విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అవసరమైన శిక్షణ: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు సమాజంలో అందరితో సమానంగా జీవించేలా అవసరమైన శిక్షణా కార్యక్రమాలను పటిష్ఠంగా అమలు చేయాలను కలెక్టర్ యం. హరినారాయణన్, అధికారులకు సూచించారు. ప్రాంతీయ కేంద్రంలో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వ వికలాంగుల సాధికారత విభాగం, సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వెంకటాచలం మండలం, కనుపూరు వద్ద నిర్వహిస్తున్న దివ్యాంగుల నైపుణ్యాభివృద్ధి, పునరావాస, సాధికారత సమ్మిళిత ప్రాంతీ య కేంద్రాన్ని శుక్రవారం మధ్యాహ్నం కలెక్టర్ హరి నారాయణన్ సందర్శించి, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అందచేస్తున్న శిక్షణ కార్యక్రమాలను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రంలోని వర్చువల్ రియాలిటీ రూం, ఆడియోలజీ, స్పీచ్ థెరపి రూం, ఫిజియో థెరిపి, క్లినికల్ అసిస్టెంట్ రూమ్, ఓరియంటేషన్, సెంసరీ ఇంటిగ్రేషన్ రూమ్, సబ్లిమేషన్ యూనిట్, అల్బమ్ మేకింగ్ యూనిట్ తదితర యూనిట్స్ ను కలెక్టర్ పరిశీలించి, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఎలా శిక్షణ ఇస్తున్నారో అడిగి తెలుసు కున్నారు. స్పీచ్ థెరిపి విభాగంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఇస్తున్న స్పీచ్ థెరిపి విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రంలో ఇలాంటి సేవలు అందచేస్తున్నట్లు ఎలా తెలిసింది, ఎన్ని రోజుల నుండి స్పీచ్ థెరిపి శిక్షణ తీసుకొనుచున్నారు, స్పీచ్ థెరిపితో మెరుగైన ఫలితం వుందా? అని ఈ సందర్భంగా కలెక్టర్, స్పీచ్ థెరిపి పొందుతున్న పిల్లల తల్లులతో మాట్లాడగా సంవత్సర కాలం నుండి స్పీచ్ థెరిపి శిక్షణను తమ పిల్లలకు ఇప్పిస్తున్నామని ఫలితం వుందని వారు కలెక్టర్ కు వివరించి శిక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ కేంద్రం అధికారులతో సమావేశమై సమాజంలో అందరితో సమానం గా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు జీవించేలా అవసరమైన శిక్షణా కార్యక్రమా లను పటిష్ఠంగా అమలు చేయాలని ఆదేశిం చారు. ప్రతి రోజు సుమారు 150 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు శిక్షణ కోసం కేంద్రానికి వస్తుంటారని, వీరిలో 40 మందికి ఫిజియో థెరిపి అందిస్తున్నారని, నెల్లూరు, గూడూరు పరిసర ప్రాంతాల నుండి ఈ కేంద్రానికి శిక్షణ కొరకు వస్తున్నారని, వారు ఈ

కేంద్రానికి వచ్చేందుకు వాహనాల ఇబ్బందు లు వున్నాయని, శిక్షణ కోసం వచ్చే పిల్లలతో వచ్చే వారికి కేంద్రంలోనే భోజనం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సమస్యలను కేంద్రం డైరెక్టర్ రాజ్ మణిపాల్ , కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా, కలెక్టర్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, ఆర్టీసి అధికారులతో మాట్లాడి బస్ స్టాఫ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కేంద్రంలో 21 డిసేబిలిటీస్ కు సంబంధించి సౌకర్యాలు, శిక్షణ ఉన్నాయని, కేంద్రానికి వచ్చే పిల్లలకు డేటా ఎంట్రీ, స్కిల్ డెవలప్మెంట్ , స్పీచ్ థెరిపి చేయడంలో శిక్షణ ఇస్తున్నట్లు కేంద్రం అధికారులు తెలిపారు. కలెక్టర్ వెంట సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కొ ఆర్డినేటర్ ఉషారాణి, ఇంచార్జీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకట ప్రసాద్, వెంకటాచలం తహశీల్దార్ కృష్ణ, కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా కానుక కిట్లు పంపిణీ

విశాలాంధ్ర కలువాయి : కలువాయి మండల స్టాక్ పాయింట్ నుండి జగనన్న విద్యా కానుక కిట్లను ను పాఠశాలకు సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం బాలకృష్ణారెడ్డి, ,కలువాయి బివిఎస్ఆర్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపా ధ్యాయులు ఎస్ డి. అబ్బాస్ అలీ, ,చిపినాపీ ప్రధానో పాధ్యా యులు జనార్దన్ రెడ్డి సీఆర్పీలు మహేష్, ఆఫీస్ సిబ్బంది పా ల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర- వరికుంట పాడు: స్థానిక పిహెచ్సి వైద్యశాలలో ప్రధాన మంత్రి మాతృత్వ సురక్షణ యోజనలో భాగంగా గర్భిణీలకు ప్రభుత్వ వైద్యులు షేక్ ఆయేషా, షేక్ కరిష్మా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు కాన్పు అయ్యేవరకు తగిన జాగ్రత్తలు తీసుకొని వైద్యుల సలహా మేరకు మందులు వాడుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా స్థానిక పిహెచ్సి వైద్యశాలలోని గర్భిణీలకు జడదేవి సర్పంచ్ కామేపల్లి పద్మజ పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. గర్భిణీలు రక్తహీనత లేకుండా తగిన పోషకాహారాలు తింటూ వైద్యుల సలహాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ రాజశేఖర్, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి యంత్ర శిలా విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని కొత్తపేటలో వెలసిన వరసిద్ధి వినాయక స్వామి దేవా లయ ప్రాంగణంలో అభయ ఆంజనేయ స్వామి యంత్ర శిలా విగ్రహ ప్రతిష్ఠ ఈనెల 12 వ తేది సోమవారం నవమి ఉదయం 10.20 గంట ల నుండి 11.37 గం వరకు అ భయ అంజనా స్వామివారికి పూజ కార్యక్రమాలు, యంత్ర ప్రతిష్ఠ, విగ్రహప్రతిష్ఠ ప్రత్యేక పూజ లు, హోమాలు, కుంభాభిషేకలు వేదమంత్రాల నడుమ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలపై ప్రతిష్ఠా కార్యక్రమాలు వర సిద్ధి వినాయక స్వామి ప్రధాన అర్చకులు , గ్రామ పురోహితులు సూరార్పుల వేంకట నాగరాజస్వామి, నెల్లూరు జిల్లా వాసులు వేదపండితులు వ్యామ జా ల శ్రీనివాస్ చైతన్య శర్మచే నిర్వహించనున్నారు. ఈ కార్య క్ర మంలో గ్రామ పెద్దలు భక్తు లు యంత్ర శిలా విగ్రహ ప్రతిష్ఠ లో పాల్గొని కార్యక్రమముల జయప్రదం చేసి తీర్థప్ర సాదాలు భోజన తాంబూలాదులు స్వీక రించాలని కోరారు. అభయ ఆంజనేయ స్వామికి శాంతి కళ్యాణం జరుగుతుందని, ఈకార్య క్రమాలు పూర్తి అయ్యే వరకు వుండాలన్నారు. ప్రధాన అర్చకులు వేద పండితులు సూరార్పుల వేంకట నాగరాజు శర్మ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

పంచాయతీ కార్మికులను క్రమబద్ధీకరించండి

విశాలాంధ్ర- ఉదయగిరి: రాష్ట్రంలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులను క్రమబద్ధీ కరించాలని జిల్లా సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహించే వారిని క్రమబద్ధీకరిస్తామని పేర్కొనడంతో స్వాగతి స్తున్నామని తెలిపారు. 1995 నుంచి వివిధ గ్రామ పంచా యతీలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించి వారి కుటుంబాలను ఆదుకో వాల న్నారు. గతంలో కర్నూల్ లో సిఐటియు రాష్ట్ర జిల్లా నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి పంచా యతీ కార్మికుల క్రమబద్ధీకరణ పై చర్చించారు. స్పందించిన ఆయన త్వరలో అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పటివరకు ఆ దిశగా ఎలాంటి చర్చలు జరగలేదన్నారు.

ప్రభుత్వ పెన్షనర్లు కేవైసీ నమోదు చేసుకోవాలి



విశాలాంధ్ర- ఉదయగిరి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పెన్షనర్లు త్వరితన కేవైసీ నమోదు చేసుకోవాలని స్థానిక ఉప ఖజానా అధికారి మమత శుక్రవారం ఓ ప్రకటనలు తెలిపారు. ఉప ఖజానా కార్యాలయ పరిధిలో ఇంకా పెన్షనర్లు 201 మంది కేవైసీ చేయించుకోవలసి ఉందన్నారు. రాష్ట్ర అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు కేవైసీ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. తక్కువ సమయం ఉన్నందున త్వరితగతిన కేవైసీ పూర్తి చేసుకోవాలని కోరారు.

టిడిపి మినీ మేనిఫెస్టో చర్చా వేదిక సమావేశం



విశాలాంధ్ర - కందుకూర్ రూరల్ : టిడిపి మినీ మేనిఫెస్టోపై, కందుకూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ చర్చావేదికలో పాల్గొన్న కందు కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వర రావు , పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, నియోజవర్గ పరిశీల కురాలు కె. కుసుమ కుమారి, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నర సింహం, జనిగర్ల నాగరాజు, నార్నే రోశయ్య, పలువురు నా యకులు హాజరయ్యారు.

కాకాణి ఇక డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పిహెచ్‌డి వైవా ప్రజెంటేషన్ ధ్రువీకరణ పత్రం అందజేశారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎం సుందరవల్లి ,కలెక్టర్ హరినారాయణన్ మంత్రిని అభినందించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఇకనుంచి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి గౌరవం పొందనున్నారు. వెంకటాచలం మండలం కాకుటూరులోని శ్రీ విక్రమ సింహపురి విశ్వవిద్యా లయంలో పిహెచ్‌డి రీసెర్చ్ లో భాగంగా పంచాయతీరాజ్ వ్యవస్థలో మార్పులు, చోటు చేసుకున్న పరిణామాలపై అధ్యయనం చేసి, పీహెచ్డీ నివేదిక (వైవా) ను యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి ప్రజెంటేషన్ చేసి సమర్పించారు. పీహెచ్‌డీ కోర్సును పూర్తి చేసిన మంత్రి, శుక్రవారం ఉదయం పి హెచ్ డి కోర్సు చివరిదశ వైవా ప్రజెంటేషన్ ను విజయవంతంగా పూర్తిచేసి, వైవా కమిటీ సభ్యులు, అధ్యాపకుల ప్రశంసలు అందుకున్నారు. మంత్రి ప్రజెంటేషన్ ను అభినందించి, డాక్టరేట్ కు కమిటీ సభ్యులు. సిఫార్సు చేశారు. అనంతరం విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ జియం సుందరవల్లి మంత్రికి ధ్రువీకరణ పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ మూడేళ్ల పిహెచ్‌డి పరిశోధనలో భాగంగా ఇదివరకే సమర్పించిన థీసిస్ ను మూడు రాష్ట్రాల ప్రొఫెసర్లకు పంపగా, వారు దీనిపై ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని, సంతృప్తి వ్యక్తం చేసినట్లు చెప్పారు. రాత పరీక్ష, సెమినార్ ను పూర్తి చేసుకొని, ప్రస్తుతం తుది అంకమైన వైవాను యూనివర్సిటీ అధ్యాపకుల సమక్షంలో విజయవంతంగా ప్రజెంటేషన్ చేసినట్లు మంత్రి చెప్పారు. దీంతో పి హెచ్ డి కోర్సు పూర్తి అయిందని, ఈ కోర్సు పూర్తి చేసేందుకు తనకు సహకరించిన యూనివర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది అందరికీ మంత్రి ప్రత్యేకంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో వచ్చిన మార్పులు, చోటు చేసుకున్న పరిణామాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేసి నివేదికను సమర్పిం

చినట్లు మంత్రి చెప్పారు. తొలుత తన ప్రజెంటేషన్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామ స్థాయిలో విప్లవాత్మకంగా ఏర్పాటుచేసిన సచివాలయ వ్యవస్థ ఏర్పాటు, ప్రజలకు అంది స్తున్న సేవలపై క్షుణ్ణంగా వివరించారు. గ్రామంలోని ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను నేరుగా అందించే గొప్ప వ్యవస్థ సచివాలయ వ్యవస్థ అని, ఈ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రజలకు నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలను అందజేస్తూ, దేశంలో ఎక్కడా లేనివిధంగా పార దర్శకంగా ఎవరి ప్రమేయం, మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదను జమ చేస్తున్నట్లు చెప్పారు. అమ్మ ఒడి, వైయస్సార్ చేయూత, రైతు భరోసా, వాహన మిత్ర, పేదలందరికీ ఇల్లు, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, ఆరోగ్య బీమా, సంపూర్ణ పోషణ ఇలా అనేక రకాల సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని మంత్రి తన ప్రజెంటేషన్లో కమిటీ సభ్యులకు వివరించారు.

మంత్రికి అభినందనలు

విజయవంతంగా పి హెచ్ డి పరిశోధన పూర్తి చేసిన మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి కి జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్, వి ఎస్ యు వీసీ ప్రొఫెసర్ సుందరవల్లి, విఎస్ యు అధ్యాపకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విక్రమ సింహపురి వైస్ ఛాన్సర్ సుందరవల్లి, రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి, వైవా కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, ప్రొఫెసర్ నాగేశ్వరరావు, వి ఎస్ యు డీన్ శ్రీనివాసరావు, అధ్యాపకులు ప్రొఫెసర్ చెంచు రెడ్డి, సుజా ఎస్ నాయర్, ప్రొఫెసర్ మధుమతి పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో మండల సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: కందుకూరు వ్యవసాయాధికారి కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి రాము అధ్వర్యంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కందుకూరు సహాయ వ్యవసాయ సహాయకురాలు అనసూయ మట్లతుడుతూ ప్రతి నెల రెండో శుక్రవారం జరిగే సమావేశానికి సభ్యులు, ఇతర శాఖల అధికారులు అందరూ సమావేశమై ప్రస్తుత సీజన్లో రైతులకు ఏమేమి అవసరమో, వారి సలహాలు సూచనలపై అధికారుల దృష్టికి జిల్లాస్థాయిలో తెలియజేస్తామని, ప్రస్తుతం రైతులకు అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు, మరియు ముందుగానే గ్రామ స్థాయిలో ఎరువులు , అలాగే చిరు ధాన్యాలు (సజ్జ,జొన్న,కొర్రలు) వేసే రైతులను గుర్తించి అవసరాన్ని బట్టి విత్తనాలు గ్రామ స్థాయిలో అందుబాటులో ఉంచుతామని తెలిపారు, చైర్మన్ నరసింహారావు మాట్లాడుతూ రైతులకు వ్యక్తి గత యంత్ర పరికరాలు సరఫరా చేయాలని, టార్పలిన్ పట్టలు సబ్సిడీ పై ఇవ్వాలని ,పచ్చి రొట్టె విత్తనాలు అందరికీ అవసరం మేరకు సరఫరా చేయాలని తెలిపారు, మండల వ్యవసాయాధికారి రాము మాట్లాడుతూ ప్రతి

రైతు భరోసా కేంద్రం పరిధిలోని రైతులు ముందుగానే మీ పేర్లు నమోదు చేసుకొని కావలిసిన విత్తనాలకు 50 శాతం రాయితీ డబ్బులు చెల్లించినట్లైతే మీ గ్రామానికి కావలిసిన విత్తనాలను ఏపీ సీడ్ ద్వారా సరఫరా చేస్తామని, పచ్చిరొట్ట విత్తనాలు భూమిలో వేసుకోవడం వల్ల భూసారం వృద్ధి చెందుతుందని, భూమిలో కర్బన శాతం పెరుగుతుందని, అధిక దిగుబడి పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి బ్రహ్మ సాయి, భూసార పరీక్షా వ్యవసాయాధికారిణీ గీతాప్రకాష్ , ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాధవ ,వ్యవసాయ సలహా మండలి సభ్యులు, మేకపాడు సర్పంచ్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

సచివాలయాలు తనిఖీ

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 44/1 లీలా మహల్ రోడ్డు, 44/2 చాకలి వీధి వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. పెండింగులో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచ నలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమిష నర్ సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు - నేడు పనుల పురోగతి, ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ

కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎంకు వైద్య విధాన పరిషత్ వైద్యుల కృతజ్ఞతలు

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: వైద్య విధాన పరిషత్ చట్టాన్ని రద్దుచేసి ఆసుపత్రులు అన్నింటిని ఒకే డైరెక్టరేట్ గా మార్పు చేయడం పై వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఇకపై వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు కూడా జీరో వన్ జీరో పద్దు కింద జీతాలు వస్తాయని వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమవారం ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తొలుత గొల్లపూడి లోని ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ప్రధాన కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైద్య

విధాన పరిషత్ వైద్యుల జేఏసీ చైర్మన్ డాక్టర్ రోహిత్ కర్నాటి ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ డాక్టర్ సరళమ్మ, వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లి కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు సహకరించిన మంత్రి విడుదల రజిని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి, ఏపీ ఎన్జీవో రాష్ట్ర నాయకులు డాక్టర్ వినోద్ కుమార్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

సచివాలయాలను తనిఖీ చేసిన కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 44/1 లీలా మహల్ రోడ్డు, 44/2 చాకలి వీధిలోని వార్డు సచివా లయా లను కమిషనర్ వికాస్ మర్మత్ శు క్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచి వాలయాలలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. పెండింగులో ఉన్న సేవలను గడువు లోపు పూర్తి చేయాలని, సాంకేతిక అం శాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు కమిషనర్ సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూ హక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని తెలిపారు. స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు - నేడు పనుల పురోగతి, ఆస్థి పన్ను, యూజర్ చార్జీల వసూళ్ళను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమ కు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడు వులోపు అందుకోవాలని సూచించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్య దర్శు లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్య క్ర మంలో నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యా వ్యాపారంని అరికట్టాలి

డిఈఓకి ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ వినతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో డిఈఓ కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్ర మంలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ఆదిత్య సాయి మాట్లాడుతూ కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు ఎల్‌కేజీకి 25 వేల రూ పాయలు వసూలు, బుక్స్ కి రూ.15 వేలు, యూనిఫామ్ పేరుతో 10వేలు రూ పాయలు వసూలు చేస్తున్నారని వీటిని అరికట్టేందుకు తనిఖీలు నిర్వ హించి కట్టడి చేయాలన్నారు. 2022లో ప్రభుత్వం అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యా

సంస్థలను కట్టడికి జీవోనెం 53, 54 తీసుకువస్తే ప్రజలు హర్షించారని, ఆ జీవో తెచ్చి నెల రోజులు గడవకముందే కార్పొరేట్ విద్యా సంస్థలు అన్నీ కూడా హైకోర్టుకే ఆ జీవోలు మీద అపిల్ కి వెళ్లారు. ప్రభుత్వం వర్సస్ కార్పొరేట్ విద్యా సంస్థల్లో కార్పొరే ట్ విద్యాసంస్థలే గెలి చి నట్లయింది. హై కోర్టు ఆ జీవోలను సస్పెండ్ చేసింది. తరువాత ప్రభుత్వం ఆ జీవోలపై అప్పీలు కు వెళ్లలేదు. ఇప్పటికైనా అప్పీలు కు వెళ్లి తక్షణమే జీవో 53, 54ను అమలు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మనోజ్, పార్ధసారథి, కాలం, సందీప్ సునీల్ పాల్గొన్నారు.

నిరంతర పారిశుద్ధ్యమే ధ్యేయంగా వార్డు సభ్యురాలు ఆరీఫా

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు మేజర్ పంచాయతీలో వార్డు సభ్యులు వారి వారి వార్డులలో పారిశుద్ధ్య పనులను పంచాయతీ కార్మికులచే దగ్గర వుండి చేయిస్తున్నారు. అందులో 7 వ వార్డు సభ్యురాలు సయ్యద్ అరీఫా వార్డులోని ప్రజలకు పారిశుద్ధ్యంపై తీసుకో వల సిన జాగ్రత్తలు, పద్ధతుల గురించి తెలు పుతూ వీధిలైట్లు, నీటి సమస్యలు, డ్రైనేజ్ శుభ్రత , పారిశుద్ధ్యం సమ స్యలు తెలియజేసిన వెంటనే ఆ సమ స్యలు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందారు. సయ్యద్ ఆరిఫా విద్యా వంతు రాలు. 7వార్డు మెంబరే కా కుండా అందరికి సేవలందించే అందు కు మేజర్ పంచాయతీ సచి వాలయం బిట్ 1కన్వీనర్ గా , ఎస్‌టీ, ఎస్ సి, బిసి, మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షు రాలుగా కూడా ఆమె సేవ లందిస్తున్నారు. కొందరు వార్డు స

భ్యులు మాత్రమే పారిశుద్ధ్య పనులు దగ్గరుండి కార్మికులతో చేయిస్తూ వార్డు ప్రజల సమస్య లు తెలుసుకొంటే ఉన్నారు సమస్యలు పరిష్కరిస్తామని రని,కొందరు వార్డు సభ్యులు కనబడుట లేదని,మా సమ స్యలు తీర్చగలిగేదెవరని వార్డు ప్రజలు తెలిపారు. ఇప్ప టికైనా వార్డు సభ్య లు తమ వార్డు సమస్యలు తెలుసుకుని వార్డు ప్రజల కు అందు బాటులో వుండాలని వార్డులకే పోని వార్డు సభ్యులకు ప్రజలు తెలి పారు.

శ్రీనివాసరావు, జివిఎస్‌వి ప్రసాద్‌కు ఘన సన్మానం

విశాలలాంధ్ర-అనుమసముద్రంపేట:ఏఎస్ పేట మండల పరిషత్ పరిపాల నాధికారిగా పనిచేసే ఆత్మకూరుకు బదిలీపై వెళుతున్న కే శ్రీనివాస రావు, మనుబోలుకు బదిలీపై వెళు తున్న ఈ ఓ ఆర్ డి ప్రసాద్ లకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానం చేశారు. మండల పరిషత్ అధ్యక్షురాలు బి పద్మజా రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో ఎం భాస్కర్ కార్యాలయ సిబ్బంది శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పద్మజా రెడ్డి మాట్లాడుతూ ఏవో శ్రీనివాసరావు మానవతావాదిగా ప్రతి ఒక్కరి సమస్యలను ఆయన సమస్యలుగా పరిగణించి మంచి సోదరుడుగా సమస్యలు పరిష్కరించే వారిని సలహాలు సూచనలు ఇచ్చే వారిని తెలిపారు. తన కుటుంబ సభ్యుల్లో ఒకరిగా తాను భావించానని ఆమె తెలిపారు. ఈ ఆర్ డి ప్రసాద్ పంచాయతీల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు బదిలీ అయిన ఇద్దరు అధికారులు విధుల నిర్లక్ష్యం లేకుండా బాధ్యతాయుతంగా పనిచేశారని తెలిపారు. ఎంపీడీవో ఏం భాస్కర్ మాట్లాడుతూ ఏవో శ్రీనివాసరావు ఈ ఓ ఆర్ డి ప్రసాద్ ఇద్దరూ బదిలీ కావడం ఒకపక్క సంతోషంగా ఉందని మరోపక్క బాధ్యతాయుతంగా పనిచేసే అధికారులు బదిలీపై వెళ్లడం బాధగా ఉందన్నారు. సన్మాన గ్రహీతలు శ్రీనివాసరావు, ప్రసాద్ లు మాట్లాడుతూ తనకు గత నాలుగేళ్లుగా సహాయ సహకారాలు అందించిన అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమణారావు, సీనియర్ అసిస్టెంట్ మనోహర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు ఈకెవైసీ తప్పనిసరి

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: నెల్లూరు నగరం సబ్ ట్రెజరీ పరిధిలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు తప్పనిసరిగా ఈ.కె.వై.సీ.ఈనెల 15 వ తేదీలోగా తమ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సహాయ ఖజానాధికారి షేక్ అహమద్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ శనివారం మరియు 11వ తేదీ ఆదివారం నెల్లూరు డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యాలయంలో ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులకు ఈ కేవైసీ నమోదు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రెండవ శని వారం, ఆదివారాలు ప్రభుత్వ సెలవు దినములు అయినప్పటికీ తమ కార్యాలయం పనిచేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ.కె.వై.సీ.నమోదు చేయించుకు నేందుకు ఆధార్ కార్డు, ఫోన్ తప్పనిసరిగా తీసుకుని రావాలని సూచించారు.ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు కూడా పెన్షన్ దారులకు ఈ విషయమై అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

11న ఆదర్శపాఠశాలలో ప్రవేశ పరీక్ష: ప్రిన్సిపాల్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని చుండి గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి చేరేందుకు ఈ నెల 11వ తేదీన (ఆదివారం)ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు చుండి ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ పడమట శ్రీవేంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో విద్యార్థులను చేర్చుకునేందుకు 11వ తేది ఆదివారం చుండి ఆదర్శ పాఠశాలలో ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఇంటర్ నెట్ లో హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకొని ప్రవేశ పరీక్షకు ఉదయం 8గంటలకు ఆదర్శ పాఠశాలకు చేరు కోవాలని చూచించారు. పరీక్ష రాసే విద్యార్థులు బ్లాక్, బ్లూ పెన్ మాత్రమే వాడాలని తెలిపారు. ఇతర వివరాలకు ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని తెలిపారు.

ఏపీఆర్ జెఏసికి ముత్తుకూరు విద్యార్థులు

విశాలాంధ్ర - నెల్లూరు: మే 20న జరిగిన ఏపీ ఆర్‌జెఏసి ఎంట్రెన్స్ పరీక్షల్లో ముత్తుకూరు పంచాయతీ బలిజపాలెం ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు జీవన్ కుమార్, ప్రజ్ఞ ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు కృష్ణ కుమార్ శుక్రవారం తెలిపారు. నాలుగో తరగతి చదువుతున్న ఈ విద్యా ర్థులు స్థానిక బలిసిపాలెం గ్రామానికి చెందిన వారని తెలిపారు. ప్రజ్ఞ ఆత్మకూరు వద్ద ఉన్న బాలికల పాఠశాలకు ఎంపిక కాగా, జీవన్ కుమార్ గండిపాలెంలోని పాఠశాలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. ఈ విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

వివాహ ఫంక్షన్‌లో
బోడె రామచంద్ర యాదవ్.. ఇంటూరి రాజేష్

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : కందుకూరు మండలం కోవూరు పంచాయతీ పాత (సింగరబొట్లపాలెం)

బీసీ కాలనీ చెందిన గోళ్ళ సిసింద్రీ, వెంకట మౌనిక వివాహ ఫంక్షన్ కి ప్రముఖ పారిశ్రామికవేత్త బోడె రామచంద్ర యాదవ్, కందు కూరు టిడిపి యువనాయకులు ఇంటూరి రాజేష్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

వెంగమాంబ సన్నిధిలో కాకర్ల ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -వరికుంటపాడు: ఉదయగిరి టిడిపి నాయకులు

కాకర్ల సురేష్ దుత్తలూరు మండలం, నర్రవాడ శ్రీ వెంగ మాంబ పేరంటా ల దేవ స్థానంలో వెల సిన అమ్మవా రిని దర్శించు కు ని ప్రత్యేక పూజ లు నిర్వహిం చారు. ఆలయ వ్యవ స్థాపక ధర్మకర్త పచ్చవ కరుణాకర్‌ని కలసి రానున్న బ్రహ్మోత్సవాలకు లక్షల సంఖ్యలో ప్రజలు పాల్గొంటు న్నందున, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆలయంలో దొడ్డా కొండలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల చైర్మన్ పచ్చవ కరుణాకర్ , పాలక మండలి సభ్యులను అభినందించి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపడతామని వారికి తెలిపారు.

7న విజయవాడలో జన జాగృతి సభ: ఎంఆర్‌పీఎస్

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: జులై 7వ తేదీన విజయవాడలోని గాంధీనగర్, జింకానా గ్రౌండ్స్ లో, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు యు. బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే, మాదిగల జన జాగృతి సభ జయప్రదం చేయాలని నాయకులు ఆర్.రత్న కిషోర్ మాదిగ, గోపి మాదిగలు పిలుపు నిచ్చారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాదిగల జన జాగృతి సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ తదితర అంశాల పై చర్చిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కె.చిన్ని మాదిగ, ఎస్. అమర్నాథ్ మాదిగ, బీ.చంటి మాదిగ, వి.సాయి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కోదండరాముని ఆలయానికి ఇంటూరు విరాళం

విశాలాంధ్ర -కందుకూరు రూర ల్: కందుకూరు పట్టణం లో 1వార్డు

ఎర్రగుంటపాలెంలో నూ త నంగా నిర్మిస్తున్న కోదండ రామస్వామి గుడికి రూ. 50116 టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూ రి రాజేష్ విరాళం అందించారు.

స్పందన ఫిర్యాదులు క్షేత్రస్థాయిలో పరిశీలన

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో స్పందన వేదిక ద్వారా అందుకున్న ప్రజా సమస్యల పరిష్కారానికి కమిషనర్ వికాస్ మర్మత్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. స్థానిక 24 వ డివిజను కల్లూరుపల్లి ఇందిరమ్మ కాలనీ, జక్కా వెంకయ్య నగర్ తదితర ప్రాంతాల్లో స్పందన ఫిర్యాదులను కమిషనర్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. డివిజను పరిధిలోని హై టెన్షన్ విద్యుత్ వైర్లను వేరే ప్రాంతాలకు మార్చాలన్న ఫిర్యాదును స్థానికుల సమక్షంలో విచారించారు. విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అన్ని వీధుల్లో డ్రైను కాలువల నిర్మాణాలను చేపట్టేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.అనంతరం మద్రాస్ బస్టాండ్ సమీపంలోని నగర పాలక సంస్థ పరిధిలోని సుంకు చెంగన్న మునిసిపల్ హైస్కూల్ ప్రాంగణంలో చెంగల్రాయ శెట్టి కుటుంబీకులు వారి సొంత నిధులతో నూతన భోజనశాల వేదికను ఏర్పాటు చేసేందుకు సుంకు చెంగల్రాయ శెట్టి కుటుంబీకులు వారి తండ్రి జ్ఞాపకార్థము వారి ట్రస్ట్ ద్వార అభ్యర్ధనతో ముందుకు వచ్చారు. ఆ మేరకు ప్రణాళికలు సిద్ధం చేసి నిర్మాణ పనులను

ప్రారంభించాలని నిర్వా హ కులను కమిషనర్ సూచిం చారు. రామ్మూర్తి నగర్ శ్రీనివాస్ అగ్రహారం అను సంధానం దగ్గర ఉన్న కల్వర్టు సన్నగా ఉన్నదని దీనివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కావున వెడల్పు చేయవలసినదిగా రామమూర్తి నగర్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కోరినారు. సదరు కల్వర్టు ను పరిశీలించిన కమీషనర్ సంబందిత సిబ్బందికి సమస్య పరిష్కారానికి ఆదేశాలు జారిచేశారు మరియు అదే ప్రాంతంలోని ప్రధాన డ్రైను కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలతో నిండి యుండుట గుర్తించి యుద్ధ ప్రాతిపదికన ఆయ పూడికలు తీయించాలని కమిషనర్ ఆదేశించారు. మినీ బైపాస్, జె.వి.ఆర్.ఆర్ కళాశాల సమీపంలోని ఒక భవనానికి సంబంధించిన ప్లాన్ అనుమతి నిమిత్తం అందిన ఫిర్యాదును పరిశీలించిన కమిషనర్, పూర్తి పత్రాలతో తిరిగి దరఖాస్తు చేసుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణుకు టీం సేవియర్స్ అవగాహన

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం తుమ్మల పెంట ప్రాథమిక ఆరోగ్యకేం ద్రంలో టీం సేవియర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం గర్భి ణులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ రక్తదాతల దినోత్స వాలలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్ర మంలో టీం సేవియర్స్ మహిళా విభాగం సభ్యులు సౌందర్యదీపిక మాట్లా డుతూ తగు జాగ్రత్తలు తీసుకుంటే గర్భిణీలు రక్తహీనతను అధికమించవచ్చని అన్నారు. అంతేకాక పెండ్లికి ముందే ఆలోచించుకుని, దగ్గరి మేనరిక వివాహాలను అరికడితే, పుట్టబోయే బిడ్డలకు తలస్సిమియా వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా నివారించవచ్చని వివరించారు. ప్రసవ సమయంలో రక్తం ఎక్కించాల్సిన అవసరం వస్తే తమను సంప్రదిస్తే ఏ గ్రూప్ రక్తమైనా సమకూర్చగలమని భరోసా ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు డాక్టర్ అనీల్ కుమార్ టీం సేవియర్స్ చొరవను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నవ్య, రాజేష్, రమణ్ సుందర్, సుతేజ్, రోహిత్ పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర -లింగసముద్రం : మండల పరిధి లోని ఎర్రా రెడ్డి పాలెం సచివాలయాన్ని కలెక్టర్ ఆదేశానుసారం ఎంపీడీవో శేషుబాబు శుక్రవారం తనిఖీ చేశారు. సచివాలయ ఉద్యోగులు ప్రతిరోజు ఉదయం సకాలంలో హాజరు కావాలని యూనిఫామ్ దుస్తులు ధరించాలని సూచిం చారు. డిజిటల్ అసిస్టెంట్ సేవా సర్వీసింగ్ పెంచాలని సర్వీస్ అమౌంట్ క్లియర్ చేయాలని ఆదేశించారు. అనంతరం జగనన్న కాలనీ లేఔట్ ను సందర్శించి లక్ష్యాలకు అనుగుణంగా గృహాల నిర్మాణం వేగవంతం చేయించాలని ఎల్లవేళలా సహాయ సహకారాలు అందుతాయని పేర్కొన్నారు. కాలనీలో ఏర్పాటు చేసిన బోరును ఆయన పరిశీలించి నీరు సమృద్ధిగా ఉందని ప్రజలకు ఇబ్బంది లేదని పేర్కొన్నారు.

డాక్టరు జెట్టి శేషారెడ్డి 13వ స్మారక రాష్ట్ర సదస్సు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రజావైద్యులు డాక్టరు జెట్టి శేషారెడ్డి స్మృతిలో వారి 13వ స్మారక రాష్ట్ర సదస్సు ఈ నెల11వ తేదీ ఆదివారం ఉదయం 9.30 గంటలకు నెల్లూరు అపోలో ఆసుపత్రికి ఎదురుగా ఉన్న డాక్టరు శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహిం చనున్నారు. ఈ సదస్సులో రెండు ప్రధాన అంశాలపై ప్రముఖల ఉపన్యాసాలు ఉంటాయి. ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ 'జాతీయ వాదం - ప్రస్తుత పోకడలు' అంశంపై ఉపన్యసిస్తారు. ఆంధ్రప్రదేశ్ మాజీ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టరు పి.వి. రమేష్ ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య వ్యవస్థ - రేపటి అవసరాలు - ప్రభుత్వ బాధ్యత' అంశంపై ప్రసంగిస్తారు. విశిష్ట అతిథిగా మాజీ శాసన మండలి సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం ఈ సదస్సుకు హాజరవుతారు. డాక్టరు రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల సూపరింటెండెంటు బి.రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగే ఈ రాష్ట్ర సదస్సును డాక్టరు శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం, డాక్టరు రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల, ప్రజా ఆరోగ్య వేదిక, జన విజ్ఞాన వేదిక, ఎ.పి.మెడికల్ అండ్ సేల్స్ రెప్స్ యూనియన్, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. అందరూ ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

మాజీ ఉపరాష్ట్రపతి నెల్లూరు పర్యటన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు 5 రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల 10వ తేదీ నెల్లూరు రానున్నారు. 14వ తేదీ వరకూ నెల్లూరు జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. 10వ తేదీ రైలు మార్గంలో రాత్రి 7 గంటలకు నెల్లూరు చేరుకుంటారు. సర్దార్ పటేల్ నగర్ లోని కుమారుడి నివాసంలో బస చేస్తారు. జూన్ 11వ తేదీ నర్రవాడ వెంగమాంబ తిరుణాళ్ళకు బయలుదేరి వెళ్లి అమ్మవారిని దర్శించుకుంటారు. ఆనంతరం ఉదయగిరి ప్రజలు నిర్వహిస్తున్న ఆత్మీయ సమావేశంలో పాల్గొని నెల్లూరు తిరిగి చేరుకుంటారు. రాత్రికి సర్దార్ పటేల్ నగర్ లోని నివాసంలో బస చేస్తారు. 12వ తేదీ శ్రీ కస్తూరి దేవి స్కూల్ ప్రాంగణంలోని డాక్టరు రవీంద్రనాథ్ ఠాగూర్ భవనంలో గురువుకి వందనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. వారి గురువు మోపూరు వేణుగోపాలయ్య స్మృతి సంచికను ఆవిష్కరిస్తారు. రాత్రికి వెంకటాచలం స్వర్ణభారత్ ట్రస్ట్ లో బస చేస్తారు. 13వ తేదీ స్వర్ణభారత్ ట్రస్ట్‌లో నిర్వహించనున్న ఎన్టీఆర్ శత జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. 14వ తేదీ రాత్రి 8 గంటలకు రైలు మార్గంలో హైదరాబాదు బయలుదేరి వెళతారు.

గృహప్రవేశంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: కందుకూరు పట్టణం ఉప్పు చెరువు జగనన్న లేఅవుట్లో సుభాని నిర్మించు కున్న నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే మాను గుంట మహీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 1 వ వార్డు వైసీపీ నాయకులు నాగళ్ల నారయ్య ఉన్నారు.

రాపూరు ఎంపిపిగా కుమ్మరి గుంట ప్రసన్న ఏకగ్రీవం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా చెన్ను బాలకృష్ణారెడ్డి మరణాంతరం వైస్ చైర్మన్‌గా వుండిన రాపూరు మేజర్ పంచాయతీ పరిధిలోని బిట్ 3 ఎంపిటిసి కుమ్మరి గుంట ప్రసన్నను తాత్కాలిక ఎంపిపిగా ఎన్ను కున్నారు. ఈనెల 9వ తేదీ గురువారం ఎన్నికల అధికారి తిరుపతయ్య, స్థానిక సంస్థల ఉమ్మడి నెల్లూరు జిల్లా శాసన మండలి సభ్యులు, రాపూరు స్థానికులు మేరీగ మురలీధర్ , అధికారులు సమక్షంలో జరిగిన ఎంపిపి ఎన్నికల్లో 12 మంది ఎంపిటిసిలలో రాపూరు బిట్ 3 ఎంపిటిసి కుమ్మరిగుంట ప్రసన్నను ఎంపిపిగా మొదటిగా సిద్దవరం ఎంపిటిసి పెంచలరెడ్డి ప్రపోజల్స్ చేశారు. రాపూరు బిట్ వన్ ఎంపిటిసి ఏటూరి గౌరి, ప్రపోజల్స్ చేయగా మిగతా తొమ్మిది మంది ఏకగ్రీవంగా ఆమోదించడంతో ప్రత్యేక ఎన్నికల ఆధికారి కుమ్మరిగుంట ప్రసన్నను ఎంపిపిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించి ప్రమాణ స్వీకారం చేయించి ఎంపిపిగా అధికారిక పత్రాన్ని అందించారు.

11న అమిత్ షా గోబ్యాక్ నిరసనలు

-వామపక్షాల ఆధ్వర్యంలో ర్యాలీలు

-రాష్ట్రంలో ప్రచారాన్ని వ్యతిరేకిస్తున్న నేతలు

-బిజెపి ప్రభుత్వం పై ధ్వజం

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: బిజెపి పాలన ప్రచారం పై ఈనెల కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా విశాఖపట్నం రావడాన్ని వ్యతిరేకిస్తూ, అమిత్ షా గో బ్యాక్ అంటూ నిరసన కార్యక్రమాలను ఈనెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా వామపక్ష నేతలు తెలిపారు. నవ్యాంధ్రప్రదేశ్ కు బిజెపి ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీలు నెరవేర్చడంలో వైఫల్యం చెందిందని వామపక్ష నేతలు ధ్వజమెత్తారు. సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో, స్థానిక బాలాజీ నగర్ సిపిఎం కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం, న్యూ డెమోక్రసీ, సిఐటియు జిల్లా కార్యదర్శులు దామా అంకయ్య, మూలం రమేష్, సిఎస్.సాగర్, అజయ్ కుమార్ లు మాట్లాడారు. ఏపీ హామీలు కేంద్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయకపోవడంతో నవ్యాంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధిలో వెనకబడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేసిందని ఆరోపించారు. మోడీ పాలనలో ఆంధ్రప్రదేశ్ కు చేసిందేమీ లేదని విమర్శించారు. కేవలం అర్భాటాల ప్రచారాలకే బిజెపి ప్రభుత్వం పరిమితమైందని విమర్శించారు. ముఖ్యంగా నవ్యాంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇవ్వకపోగా, వివిధ హామీల అమలకు కేంద్రం నీరుగార్చిందని అన్నారు. అలాగే రాష్ట్రంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయడం ఎంతవరకు సబమని ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. తక్షణమే ఏపీ విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాలను ఉదృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్ రావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న కాలువ బాట వివాదం రాజకీయ కోణమా..? రైతు అభివృద్ధి కోనమా..?

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వెంకన్నపాలెం కాలువ గట్టుపై జరుగుతున్న, బాట వివాదం రాజకీయ కోణమా..? లేక రైతులను అభివృద్ధి చెందించే దిశగా జరుగుతున్న నూతన బండ్లబాట ఇదా? అని సర్వత్రా చర్చించుకుంటున్నారు. నూత బండ్ల పాట విషయమై సేకరించిన వివరాల మేరకు, పాములవారిపాలెం గ్రామం నుండి, వెంకన్న పాలెం కాలవ దక్షిణం వైపు గట్టు మీద, సుమారు ముక్కాలు కిలోమీటర్ల దూరం, బాట నిర్మాణం చేసుకునేందుకు రైతులు శ్రీకారం చుట్టారు. దీనికి అధికారులు, ప్రజా ప్రతినిధుల గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో వెంకన్నపాలెం కాలవ గట్టు మీద, నూతన బండ్లబాట నిర్మాణ పనులు శరవేగంగా సాగాయి. కానీ కొంత దూరం పోయాక, తమ్మిరెడ్డి మాధవయ్య అనే రైతు కాల్వ గట్టుపై జరుగుతున్న బాట నిర్మాణ పనులు అడ్డుకున్నారు. ఎందుకంటే మాదవయ్య అనే రైతు, అర ఎకరా వరకు ఇరిగేషన్ స్థలాన్ని ఆక్రమించి, అందులో టెంకాయ చెట్లు నాటారు. ఈ విషయం అధికారుల సమక్షంలో వెలుగులోకి వచ్చింది. దీంతో ఇరిగేషన్ స్థలాన్ని వదిలిపెట్టాలని అధికారులు కూడా ఆదేశించారు. కానీ మాధవయ్య అనే రైతు 2020 నుండి పాములవారిపాలెం గ్రామ రైతులను ఇబ్బందులు గురిచేస్తూ వచ్చారు. ఎక్కడ ట్విస్ట్ ఏమిటంటే, 'లోగుట్టు వ్యవహారం పెరుమాళ్లకెరుక" అన్న సామెతగా అధికార పార్టీ నాయకులే హైడ్రామా ఆడుతున్నారని సర్వత్రా చర్చిం చుకుంటున్నారు. ఎట్టికేలకు 2023 జూన్‌లో, వైసిపి నాయకులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో బాట వ్యవహారం పూర్తి చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందనుకుంటున్న సమయంలో, గ్రామస్తులకు, మాధవయ్య అనే రైతుకు మధ్య, మళ్లీ వివాదం మొదలైంది. ఆ వివాదం ఏమిటంటే, మాధవయ్య అనే రైతు, అర ఎకరా ఇరిగేషన్ భూమి ఆక్రమించి అందులో టెంకాయ చెట్లు నాటాడు. ఇది ఇరిగేషన్ భూమి అని తేటతెల్లమైనప్పుడు ఆ భూమి మీద సర్వహక్కులు ఇరిగేషన్ అధికారులకు తప్ప, మాధవయ్యకు ఉండవు. ఆ ఇరిగేషన్ భూమిని రైతులు ఉపయోగానికి వాడుకోవాలని, అదే ప్రాంతంలో లక్షలు విలువచే బ్రిడ్జిని కూడా నిర్మాణం చేశారు. దక్షిణ

వైపు బాట కూడా ఆ బ్రిడ్జికి కలిపే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఆ ఇరిగేషన్ భూమిలో ఉన్న టెంక చెట్లు మీద కూడా, సర్వ హక్కులు ఇరిగేషన్ అధికారులకే ఉంటుంది. కేసు పెట్టాలంటే ఇరిగేషన్ అధికారులు మాత్రమే కేసు పెట్టాలి. మాధవయ్య అనే రైతు కాదు. మాధవయ్య అనే రైతు, ప్రభుత్వ భూమిని ఆక్రమించి, ఇన్ని సంవత్సరాలు సాగు చేసుకుని అనుభవించాడు. పైగా అధికారులు ఆదేశాలను ధిక్కరిస్తూ, గ్రామ రైతుల కుపై చిటికీ మాటికి గొడవలు సృష్టిస్తున్న మాధవయ్యపై, ఉన్నతాధికారుల చర్య తీసుకోవాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

సిఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్దీకరణ సిపిఎస్ రద్దు లాంటి నిర్ణయాలను తీసుకున్నందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడిని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి కలిసి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పట్ల తమ ప్రభుత్వం వీలైనంతవరకు సానుకూలంగా ఉంటుందని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇంత వరకు ఏ ప్రభుత్వం తీసుకోలేని సాహసోపేత నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోవడంతో సియం జగన్ మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ప్రధానంగా ఆర్టీసీ ఉద్యోగులు, ఎయిడెడ్ అధ్యాపకులను, వైద్య విధాన పరిషత్ ఉద్యోగులను ప్రభుత్వం లో విలీనం చేయడం, 10 వేల మందికి పైగా లాంగ్వేజ్ పండిట్స్ ను స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోట్

చేయడం, నాడు నేడు ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు , నేడు 10 వేల మందికి పైగా కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించడం, సిపియస్ ను రద్దు చేయడం, ఇలాంటి అనేక సంస్కరణలతో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మంచి నిర్ణయాలను తీసుకుందని తెలిపారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే మంచి జరుగుతుందని తెలిపారు.

పారిశుధ్య నిర్వహణ పనులు పర్యవేక్షించిన మేయర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ శుక్రవారం స్థానిక 25వ డివిజన్ బుజబుజ నెల్లూరు గిరిజన కాలనీలో కార్పొరేటర్ బద్దిపూడి నరసింహగిరితో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్లోని బుజబుజ నెల్లూరు గిరిజన కాలనీ సమీప ప్రాంతాల్లోని వీధులను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు 25వ డివిజన్ బుజబుజ నెల్లూరు గిరిజన కాలనీలో పారిశుధ్య నిర్వహణ పనులను పర్యవేక్షించామని తెలిపారు. వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయకుండా ప్రజలకు చైతన్యం కలిగించాలని అధికారులకు సూచించారు. చెత్త వ్యర్థాలు ఎక్కడ కూడా కనిపించకుండా ప్రణాళికాబద్ధంగా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, డివిజన్ పరిధిలోని పారిశుధ్య, తాగునీరు, వీధి దీపాలు, కుక్కలు, పందుల సంచారం వంటి

సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని మేయర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజలతో మేయర్ ప్రత్యక్షంగా మాట్లాడుతూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా చెత్త వ్యర్థాలు ఉంటే స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకు వస్తే వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లూరు డిప్యూటీ జిల్లా విద్యాశాఖ అధికారిగా ప్రసన్న లక్ష్మి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా డిప్యూటీ జిల్లా వి ద్యా శాఖ అధికారి

గా ప్రసన్న లక్ష్మి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఉద్యోగ ఉన్నతిపై ఆమె నెల్లూ రుకు బదిలీపై వచ్చినట్లు సమాచారం. గతంలో నెల్లూరు జిల్లా సర్వశిక్ష అభియాన్ లో పనిచేశారు. ఫారిన్ సర్వీసెస్ కింద ఆమె రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కార్యా లయంలో సూపరింటెండెంట్‌గా పని చేస్తూ తిరిగి మాతృశాఖ అయినా విద్యాశాఖకు ఉద్యోగ ఉన్నతి పై వచ్చారు. ప్రసన్న లక్ష్మి విద్యాశాఖ లో సర్వీసెస్ విభాగం జాయిన్ డైరెక్టరుగా పని చేస్తున్న ముప్ప రామలింగం సతీమణి.

మహా కుంభాభిషేకానికి రండి

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఈనెల 10 నుండి 12వ తేదీ వరకు జరిగే శ్రీ సిద్దేశ్వర, వేణుగోపాల స్వామి వారి దేవస్థానం పునః ప్రారంభోత్సవానికి, మహా కుంభాభిషేకానికి తరలిరావాలని ఆలయ ఈవో కోపూరు జనార్దన్ రెడ్డి కోరారు. నూతనంగా నిర్మించిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి, శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత కోదండ రామస్వామి ఆలయాలను ఒకే చోట ఏర్పాటు చేశారని తొలుత వేణుగోపాల స్వామి ఆలయాన్ని కొంతమేర రాతి కట్టడంతోనూ, మరికొంత ఆలయాన్ని సిమెంట్తో కట్టేలా ఆరు కోట్ల 50 లక్షల రూపాయలు ఐదేళ్ల కిందట మంజూరు చేశారని అయితే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆలయాన్ని పూర్తిగా రాతి కట్టడం తోనే నిర్మించాలని మరో ఏడు కోట్ల రూపాయలు మంజూరు చేయడంతో ఈ ఆలయా లన్నింటిని రాతితోను నిర్మాంచారన్నారు.11వ తేదీ వేద పారాయణం ప్రతిష్ట శిలా విగ్రహముల గ్రామోత్సవం, వేద పారాయణం హోమములు జరుగుతాయన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక పరిషత్ వారిచే అన్నమాచార్య సంకీర్తనలు, ప్రవచనాలు చేయడం జరుగుతుందన్నారు. కూచిపూడి, భరతనాట్యమము కూడా చేయడం జరుగుతుందన్నారు. 12వ తేదీ విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టలు, శ్రీ వేణుగోపాలస్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం గ్రామోత్సవం జరుగుతుం దన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చివరి రోజున ఈటీవీ ఢీ విజేతలచే డాన్స్ ప్రోగ్రాం లైవ్ ఆర్కెస్ట్రా నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నదాన ప్రసాదాలను అదాని కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం ఏర్పాటు చేస్తుందన్నారు. చివరి రోజు మహా కుంభాభిషేకానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాకు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఆలయ చైర్మన్ పెదపాలెం సుబ్బయ్య, ఉప సర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎన్నికల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నెల్లూరు శివప్రసాద్, వైసిపి నాయకులు శ్రీధర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మునిసిపల్ కమిషనర్ ను కలసిన శివకుమార్

విశాలాంధ్ర - కావలి : పట్టణానికి కి విచ్చేసిన నూతన మున్సిపల్ కమిషనర్ కిరణ్ ని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కావలి ప్రెసిడెంట్ ఎస్.శివకుమార్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపినారు. ఈ సందర్భంగా కావలి మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొన్నటువంటి కొన్ని సమస్యలు ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళగా, కమిషనర్ సానుకూలంగా స్పందించి ఉద్యోగుల పట్ల తాను అనుకూలమేనని, ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకొని రావాలని తెలిపి అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ప్రమీల, లక్ష్మీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు

- ఆర్డీవో శీనా నాయక్, ఈవో ఉషారాణి

విశాలాంధ్ర- పరికుంటపాడు: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నర్రవాడ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్స వాలు ఈనెల 11వ తేదీ నుంచి మొదలవుతున్న సందర్భంగా, తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా మన ప్రాంతం వారు ఉండే అన్ని రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తారని తదనుగుణంగా వారందరికీ మౌలిక వసతులు, తాగునీరు, విశ్రాంతి, భోజన సౌకర్యాలు అన్ని శాఖల అధి కారులు, దేవస్థాన కమిటీ సభ్యులు భక్తులకు సౌక ర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉండాలని కావలి ఆర్డిఓ శీనా నాయక్ అన్నారు. స్థానిక దేవస్థానం కార్యాలయంలో ఆర్డీవో అధ్యక్షతన విద్యుత్తు సరఫరా, నీటి సరఫరా, వైద్యాధికారులు, పోలీసు ఉన్నతాధికారుల తో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భక్తుల సౌకర్యార్థం అన్ని వసతులు ఏర్పా టు చేసేందుకు సంబంధిత అధికారులు అప్రమ త్తంగా ఉండి భక్తులకు ఎటువంటి లోటు లేకుండా చూడాలని ఆయన సూచించారు. ఈవో ఉషారాణి మాట్లాడుతూ గతంలో కంటే మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రానికి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని రద్దీని దృష్టిలో పెట్టుకొని అధికారులు ఎప్పటికప్పుడు

పరిస్థితులను అంచనా వేసుకుంటూ ముందుకు సాగాలని ఆమె సూచించారు. వైద్యాధికారులు పోలీసు ఉన్నతాధి కారులు బ్రహ్మోత్స వాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మ కర్తలు, దేవస్థాన సిబ్బంది, పలువురు ఉన్నతాధి కారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహమ్మద్‌లు బిసిఇలే..ఓసిలు కాదు: ఆవాజ్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇంటి పేరు మహమ్మద్ గా ఉన్న వారందరూ బిసిఇలే అని అయితే వాలంటీర్లు, విఆర్ఓ లు చాలా ప్రాంతాల్లో ఓసి గా పరిగణనలోకి తీసుకుని ఓసి సర్టిఫికెట్‌లు ఇస్తున్నారని ఇది పూర్తిగా అవగాహన రాహి త్యం వల్ల జరుగుతుందన్నారు. స్కూల్ వాళ్లు కూడా మహమ్మద్ అని ఉంటే టీసి ఇచ్చే సమయంలో ఓసి అని ఇస్తున్నారని దాని వల్ల మహమ్మద్ లు బిసి- ఇ రిజర్వేషన్ కోల్పోయే పరిస్థితి ఉందన్నారు. అధికారులు ఒక్కో మండలంలో ఒక్కో రకంగా ఇస్తున్నారని అందువలన మహమ్మద్‌లకు ఎవరైనా బిసి ఇ ఇవ్వకుండా తిరస్కరిస్తే ఆవాజ్ వారిని 8019831150, 70136 18840 ఫోను నెంబర్లను సంప్రదించాలని ఆవాజ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి లు సయ్యద్ రఫీ, షేక్ రషీద్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్టీసీ ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ

విశాలాంధ్ర -కావలి: ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో గ్యారేజ్ ఆవరణలో శుక్రవారం ఆదర్శ ఉద్యోగుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ నిర్వహణ ఖర్చులు తగ్గించడం ద్వారా ఆదాయం పెంచుకోవచ్చని అన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం ద్వారా ముఖ్యమంత్రి మన బాధ్యతలను మరింత పెంచారని, రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి, ప్రజల మన్ననలను పొంది, సంస్థ ప్రతిష్టను కాపాడాలని అన్నారు. ఈ సందర్భంగా అత్యధిక ఇంధన పొదుపు సాధించిన డ్రైవర్లు బాలకోటయ్య, కోదం దయ్యలను, అత్యధిక బస్సు రాబడి తెచ్చిన కండక్టర్లు పీవీయస్ ప్రసాద్, సిహెచ్ వెంకటేశ్వర్లు లకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ ఫోర్మాన్ యస్కె ఖాజామొహిద్దీన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ దాకారపు రవిప్రకాష్, పాల్గొన్నారు.

గర్భవతులకు, బాలింతలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - కావలి : ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకము క్రింద డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి రాజీవ్ నగర్ పి.హెచ్.సి లో శుక్రవారం వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మేఘనాథ్ చౌదరి మాట్లాడుతూ క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించు కోవాలని, మాతృ మరణాలు, శిశుమరణాలు లేకుండా చూడడం ఈపథకం ఉద్దేశం అని, గర్భవతులకు, బాలింతలకు అనేక వైద్య సలహాలు ఇచ్చారు. ఈ వేసవిలో వడదెబ్బ తగలకుండా ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భవతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎండలో తిరగకపోవడం మంచిదని, ఎండలో గొడుగు, టోపీ లాంటివి ఉపయోగించాలని, మంచి నీటి బాటిల్ దగ్గర వుంచుకోవాలని, నీరు పుష్కలంగా త్రాగాలని,

వీటితోపాటు మజ్జిగ, నిమ్మరసం, ఓ.ఆర్.ఎస్ ద్రావణం తీసుకుంటూ ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ వారు ఐరన్ పోలిక్, కాల్షియం, విటమిన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి, ఎ.యన్. యం లు, ఆషావర్కర్లు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

010 పద్దు ద్వారా జీతాల చెల్లింపు హర్షణీయం

విశాలాంధ్ర - కావలి: వైద్య విధాన పరిషత్ చట్టాన్ని రద్దు చేసి అందులో ఉన్న ఆసుపత్రులన్నిటినీ ఒక డైరెక్టరేట్ గా మార్పు చేస్తూ, ఉద్యోగులకు జీరో వన్ జీరో పద్దు ద్వారా జీతాల చెల్లింపునకు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల రాష్ట్ర సంయుక్త కార్యాచరణ కమిటీ చైర్మన్ డాక్టర్ కర్నాటి రోహిత్ పేర్కొన్నారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13000 మంది ఉద్యోగులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. అందుకే ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ప్రధాన కార్యాలయమైన గొల్లపూడి నందు వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సంఘం పక్షాన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం నిర్వహించామన్నారు. జగన్మోహన్ రెడ్డి ఫోటోకు పాలాభిషేకం నిర్వహించామన్నారు. అదేవిధంగా ఈ నిర్ణయానికి సహకరించిన ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి, ఏపీ ఎన్జీవో రాష్ట్ర నాయకులను, గత కమిషనర్ డాక్టర్ వినోద్ కుమార్, ప్రస్తుత కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వర్ ని కలిసి కృతజ్ఞతలు తెలిపామన్నారు. ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి ని కూడా కలిసి కృతజ్ఞతలు తెలిపామన్నారు.

కమిషనర్ ను సత్కరించిన జనసేన నేతలు

విశాలాంధ్ర - కావలి : మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా భాధ్యతలు తీసుకున్న ఈ.కిరణ్ ని కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కావలి మునిసిపాలిటీ ని క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చిదిద్దాలని, కావలి లో మంచి కమిషనర్ గా పేరు తెచ్చుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సమ్మను వెంకట సుబ్బయ్య, మస్తాన్, ఆలా శ్రీనాథ్, రవి కుమార్, మురళి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సుధీర్, చాన్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం మునిసిపాలిటి లో జగనన్న కు చెబుదాం

విశాలాంధ్ర - కావలి : స్థానిక మునిసిపల్ కార్యాలయం నందు ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం నిర్వహిస్తున్నామని మునిసిపల్ కమిషనర్ ఈగ కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో ఈ కార్యక్రమంలో తెలియజేసిన సత్వర చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కారించబడునని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా కిరణ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కావలి : రాష్ట్ర టిడిపి తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కుందుర్తి కిరణ్ కుమార్ జన్మదిన వేడుకలు కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజక వర్గ టిడిపి ఇన్చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కత్తిరించి వచ్చిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు అందరూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ అందరితో స్నేహశీలిగా కలిసిపోతూ, ప్రజలకు తనదైన శైలిలో సేవ చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న కుందుర్తి కిరణ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ, నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, టిడిపిలో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

రాపూరు మండల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా...

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఎంపిపిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న కు నేదురుమల్లి, స్థానిక సంస్థల ఉమ్మడి నెల్లూ రు జిల్లా ఎంఎల్ సి రాపూరు స్థానికులు మేరీగమురళీధర్ అభినదనలు తెలిపారు. కొన్నికొన్ని మనస్పర్ధలతో 8వ తేదీ జరగవలసిన ఎన్నికలు 9 వతేది గురువారం సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సూచనలతో ఏడుగురు ఎంపీటీసీల సంఖ్యాబలం ఉన్న పాపకన్ను వర్గం తన ప్రత్యర్థి వర్గమైన చెన్ను వర్గానికి సంబంధించిన మహిళ రాపూరు బిట్ 3 ఎంపిటిసి కుమ్మరి గుం ట ప్రసన్న ఎంపీపీ గా ఏకగ్రీవం గా ఎన్నుకోవడంతో అభినందన సభ ఏర్పాటు చేశారు. అభినందన సభలో తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు వెంకటగిరి నియోజక వర్గ సమ న్వయ కర్త నేదురు మల్లి రాంకు మార్ రెడ్డి, స్థానిక సంస్థల ఎంఎల్‌సి రాపూరు స్థానికులు మేరీగ మురళీధర్ లు మాట్లాడుతు వైసిపి రాపూర్ లో ఇంకా ఒకటే వర్గం అంతా వైఎస్సార్సీపీ వర్గమేనని కలిసి వుంటే కలదు సుఖం అన్న విధానంలో ముందుకు పోతామని, అధి ష్టాన నిర్ణయానుసారం అందరూ కలిసి పనిచేసి వచ్చే ఎన్నికల్లో జగన్మోహనరెడ్డి నాయకత్వంలో అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేయాలని తెలిపారు. ఒక కుటుంబం అన్నాక మనస్పర్ధలు రావడం సహజమని వాటిని అధిగ మిం చి కలిసికట్టుగా పనిచేస్తే విజయం తథ్యమని తెలిపారు. సుదీర్ఘ రాజకీయ కుటుంబీకులు రాపూరు మాజీ ఎఎంసి చైర్మన్ పాపకన్ను మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ కేవలం నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు

అభినందన సభలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపిపి ప్రసన్న

ఇలాంటి నిర్ణ యాలు తీసుకోవాల్సి వచ్చిందని పాపకన్ను మధుసూధన్ రెడ్డి తెలిపారు. ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచల కోన దేవస్థాన పాలకవర్గ చెర్మన్ చెన్ను తిరు పాల్ రెడ్డి మాట్లాడుతూ నేదు రు రాంకుమార్ రెడ్డి కి,మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలి యజేశారు. సీఎం జగన్ మోహ న్ రెడ్డి ఆదేశాలతో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నాయక త్వంలో రాపూరు మండలంలో అందర్ని కలుపుకుని పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ అభినందన సభ లో మండల వ్యవసాయ మండలి చైర్మన్,ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోన దేవస్థాన పాలకవర్గ మాజీ చైర్మన్ నెల్లూ రు రవీంద్రారెడ్డి, రాష్ట్ర వైసిపి రైతు సంఘ కార్యదర్శి బత్తిన పట్టాభి రామిరెడ్డి, జెడ్ పి వైస్ చైర్మన్ చిగురుపాటి ప్రసన్న, రాపూరు మండల సీని యర్ నాయకులు నల్లవల్ల వెంకటరమణారెడ్డి, మండల జెసి ఎస్ ఇంచార్జీ డి.ఎల్. నారాయణరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు శ్రీకిరెడ్డిరాఘవరెడ్డి చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి, ఎంపిటిసిలు, అధికారులు, మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శవంత రాజకీయాలకు మేకపాటి కుటుంబం పెట్టింది పేరు : వైసీపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి విమర్శలు చేయడం తగదని ప్రజల్లోకి వెళితే అభివృద్ధి, సంక్షేమం వారే వివరిస్తారని, రాజకీయాల్లో మేకపాటి కుటుంబం ఆదర్శవంతంగా అవినీతికి తావులేకుండా ఉంటారని, అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచిస్తూ అందరికి తోడుగా నిలుస్తున్నారన్నారని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. ఇలాంటి మేకపాటి కుటుంబం మనకు ఎమ్మెల్యేగా ఉండడం మనందరి అదృష్టం. అలాంటి వారికి మేమంతా తోడుగా నిలుస్తామన్నారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ముగ్గురే ముఖ్యమంత్రులు ఉన్నారని, అందులో నందమూరి తారక రామారావు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, వారందరిని ప్రజలంతా ఎప్పటికి గుర్తుంచు కుంటారన్నారు. 80 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన కుటుం బం నుంచి వచ్చిన మీరు ఇలా పార్టీలు మారుతూ విమ ర్శలు చేయడం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రంలో ఏ రాజకీయ కుటుంబం చేయని విధంగా మేకపాటి రాజ మోహన్ రెడ్డి కుటుంబం రూ.250 కోట్లు విలువ చేసే కళాశా లను ప్రభుత్వానికి అందచేయడం, నవోదయ పాఠశాలల ఏర్పాటుకు వారి స్వంత నిధులు, స్థలాలు అందచేసి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.ముఖ్యంగా ఆత్మకూరు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో కాంగ్రెస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన అభ్యర్థులే ఇక్కడి నుంచి విజయం సాధించారని అన్నారు. రానున్న ఎన్నికల్లో పులివెందుల తరువాత అత్యధిక మెజారిటితో ఆత్మకూరు నియోజకవర్గం నుండి మేకపాటి విక్రమ్ రెడ్డి గెలుపొందడం తథ్యమని అన్నారు. 2013 హైలెవల్ కెనాల్ ప్రారంభమైతే అప్పటి నుంచి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉంటున్న మాజీ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేకపోయారన్నారు. ఆత్మకూరు నియోజక వర్గాన్ని ఏడీఎఫ్ ద్వారా అభివృద్ధి పనులు చేస్తున్న ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని కార్యక్ర మాలు నిర్వహిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనను మాజీ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడు విమర్శించారని, అసలు అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలను అడిగి తెలుసుకుంటే మీకు చెబుతారన్నారు. అధికా రంలో ఉండగా హడావుడిగా శిలాఫలకాలు వేసి ఎలాంటి అనుమతులు పొందకుండా చేసిన పనులు ప్రస్తుత ముఖ్యమం త్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని అనుమతులతో ప్రారంభించి పనులు చేస్తుంటే ఆయనపై విమర్శ లు చేయడం తగదు. మీరే జరుగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా చూసి మాట్లాడా లన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి కొత్తగా రాజకీయాల్లోకి వచ్చినప్పటికి ప్రతి అంశాన్ని త్వరగా నేర్చుకుని ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులన్ని చేస్తున్నారని, ఆయన వెంటే మేమంతా నడుస్తామని ఎమ్మెల్యే మేకపాటి నాయ కత్వంలో అందరం పనిచేస్తామని ఈ సందర్భంగా వివరించారు. ఈ సమావేశంలో మండల వైసీపీ కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు గంగవరపు శ్రీనివాసులు నాయుడు, పీఏసీయస్ చైర్మన్ సోమల మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ కోనంకి శ్రీనివాసు లు నాయుడు, ఎంపీటీసీ సభ్యులు హజరత్ రెడ్డి, ముటు కుంద లక్ష్మిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, కొమ్మూరి ప్రతాప్, జయరామయ్య, రవీంద్ర బాబు, పల్లవోలు సుధాకర్, చంద్రా నారాయణ స్వామి, మౌలాలి, నాగేష్‌తో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.